నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
23 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# ఉచిత గ్యాస్ సిలిండర్లు

# వస్తుందోచ్!




## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం

### దరఖాస్తు, అర్హతలు, ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి!

### ఈ గ్యాస్ ఎందరికి దక్కేనో..

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విధి విధానాలు రూపొందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖలు ఆదేశించారు. దీంతో దీపావళికి మహిళలకు కొత్త పథకం దక్కనుంది. ఈ పథకానికి అర్హతలు పక్కాగా రూపొందించి ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు సంవత్సరానికి.3 గ్యాస్ సిలిండర్లను. ఉచితంగా ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఈ పథకం మరో వారం రోజుల్లో మహిళా లబ్ధిదారులకు చేరబోతోంది. అయితే దీనిపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. రేషన్ కార్డు ఉన్న పేదలకు ఈ సిలిండర్ అందుతాయా లేదా గతంలో దీపం పథకం కింద అర్హులైన వారికి దక్కుతుందా, ప్రధాని ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు మాత్రమే అర్హుల అనేదానిపై ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు....

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలోని మహిళలకు సీఎం చంద్రబాబు దీపావళి కానుకను ప్రకటించారు. సూపర్ సిక్స్?లో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి దీపావళి నుంచి శ్రీకారం చుట్టనుంది.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నెల 31వ తేదీ నుంచి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించనుంది. ఏడాదికి రూ.2, 684 ల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. దీపం పథకం గొప్ప ముందడుగని సీఎం అభివర్ణించారు. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు అర్హులైన వారికి సిలిండర్లను అందజేస్తారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారు దీనివల్ల ప్రభుత్వంపై వేట రూ.2,684 కోట్ల భారం పడనుంది ఎల్పీజీ కనెక్షన్ ఉన్న

మిగతా 3లో..

# మృత్యువుతో పోరాడి ఓడిన సహాన

- గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన సహానా
- నిందితుడు వలన గర్భం దాల్చి 35 రోజులు ఆయన యువతి
- పెళ్లి చేసుకోవాలని కోరిన యువతి
- తిరస్కరించి దాడి చేసిన నవీన్
- ఇప్పటికే నవీన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



**గుంటూరు మెడికల్ మేజర్ న్యూస్:** ప్రాణాలతో పోరాడిన ఆయువతి మంగళవారం రాత్రి గుంటూరు జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న యువకుడు దాడి లో తీవ్ర గాయాలపాలై బ్రెయిన్ డెడ్‌కు గురైన సహానా మృతి చెందింది. గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతూ సహానా ప్రాణాలు విడిచింది. మృతురాలు సహానాకు నిందితుడు నవీన్‌కు ప్రేమ వ్యవహారం ఉంది. ఈ నేపథ్యంలో నవీన్ వల్ల సహానా గర్భం దాల్చింది. ఈ నేపథ్యంలో గత శనివారం నిందితుడు నవీన్ సహానాను కారులో తెనాలి శివారు ప్రాంతానికి తీసుకువెళ్లాడు. ఈ క్రమంలోనే సహానా తాను గర్భవతిని అని, తనని పెళ్లి చేసుకోవాలని నవీన్‌ను కోరింది. దీంతో ఇద్దరి మధ్య మాట పెరిగి, సహానాను కారు బానెట్‌కు వేసి బలంగా కొట్టాడు నవీన్. తీవ్రంగా దాడి చేయడంతో సహానా కోమాలోకి వెళ్లిపోయింది. బ్రెయిన్ డెడ్ అయింది. ఈ నేపథ్యంలో నిందితుడు నవీన్‌ను తెనాలి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే గడిచిన మూడు రోజులుగా సహానాకు గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు. అయితే మంగళవారం సాయంత్రం ఆమె గుండె పని చేయటం ఆగిపోవడంతో సహానా మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం సహానా మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ మార్చురీకి తరలించారు.

# శాంతి భద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలి: రేంజ్ ఐజి త్రిపాఠి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు రేంజ్ ఐజి కార్యాలయంలో రేంజ్ పరిధిలో ఉన్న అన్ని జిల్లాల ఎస్పీలతో ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి రివ్యూ మీటింగ్ నిర్వహించటం జరిగింది. మీటింగ్ లో భాగంగా రేంజ్ పరిధిలో లా & ఆర్డర్ సమస్యలను, తీవ్రమైన నేరాలు సంబంధిత కేసులు గురించి, రేంజ్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కార్యకలాపాలను అణిచివేయటం, రేంజ్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల పై నిఘా ఉంచడం, అన్ని జిల్లాల్లో ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి పనితీరును సమీక్షించాలని చెప్పారు. అదేవిధంగా కేసు దర్యాప్తులలో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసులను దర్యాప్తు చేయాలని పేర్కొన్నారు. కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా తప్పుడు ప్రచారాలు చేసే వారిని అరికట్టడం, సైబర్ క్రైమ్ నేరాలు తగ్గించడం వంటి అంశాలను చర్చించి జిల్లా ఎస్పీలకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. గుంటూరు ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి తో పాటు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్, నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

## వంగవీటి రాధాను పరామర్శించిన మంత్రి నారా లోకేష్



**తాడేపల్లి మేజర్ న్యూస్:** ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం పరామర్శించారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్న మంత్రి అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగవీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## డిపి అగ్రహారంలో గ్రామసభ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలో నీ దేవరపల్లి అగ్రహారంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు .గ్రామసభలో రీసర్వే లో రైతుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు. మండలంలో ఏడు గ్రామాల్లో రీసెర్వే పూర్తయినట్లు తాసిల్దార్ ఐ సునీత తెలిపారు. గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులు కలిసి భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో మండల సర్వే. యర్ గోపాలరావు ,ఆర్ఐ త్రివేణి వీఆర్వోలు వై .జ య కాంత్ ,అనిల్ వర్మ ,విలేజ్ సర్వేయర్ వెంకటేష్ ,సాయి దుర్గ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మార్వో సునీత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల పంచాయతీ పరిధిలోని దేవరపల్లి అగ్రహారం లోగల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన. పథకాన్ని దుగ్గి రాల తాసిల్దార్ ఐ. సునీత పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల. తోకలిసి భోజనం చేశారు. భోజనం రుచి, రోజు అందిస్తున్న మేనూ. వివరాలను విద్యార్థులతో మాట్లాడారు .ప్రతి విద్యార్థి పాఠశాలలో భోజనం చేసే లా ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహించాలని తాసిల్దారు సునీత ఉపాధ్యాయులు కు. తాసిల్దార్ వెంట ఆర్ఐ త్రివేణి వీఆర్వోలు వై .జయ కాంత్, అనిల్ వర్మ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# భక్తుల మనోభావాలతో ఆటలాడొద్దు

**పెదకాకాని మేజర్ న్యూస్:** కొందరు స్వార్ధపరులు తమ పబ్బం గడుపుకోవటానికి పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పై తప్పుడు ప్రచారాలతో హిందువుల శివ భక్తుల స్థానికుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని కూటమి ప్రభుత్వ నాయకులు వీరిశెట్టి లక్ష్మీనారాయణ గుమ్మాల శివన్నారాయణ ఆలపాటి మణికంఠ పుప్పాల సాంబశివరావు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా దక్షిణ భారత కాశీగా వెలుగొందుతున్న ఎంతో ప్రతిష్ట గల పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను కొందరు స్వార్ధపరులు దిగజారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నో సంవత్సరాల నుంచి కొబ్బరికాయ కొట్టు, కొబ్బరి చిప్పలు, డెకరేషన్, బొమ్మల కొట్టు, నామాల బొట్టు, స్వామి వారి పూజా సామాగ్రికి బహిరంగంగా వేలం పాట, టెండర్ల ద్వారా ప్రతి సంవత్సరం బహిరంగంగా నిర్వహిస్తారని. ఈ సంవత్సరం బహిరంగ వేలం పాటలు కొబ్బరికాయలు కొట్టు దక్కని ఒక వ్యక్తి, ఈ సంవత్సరం కొబ్బరి చిప్పల పాట పాడి తనకు నష్టం వస్తుందని నెపంతో శివాలయం పై తప్పుడు ఫిర్యాదులు ఇచ్చి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం ఇదే కొబ్బరికాయలు కొట్టు పాట, బహిరంగంగా పాడి అ వ్యక్తి నిర్వహించాడు. అప్పుడు కొబ్బరి చిప్పలు పాట పాడిన వారు ఇతనిపై ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఈ వ్యక్తి ఆలయంలో ప్రవేశించిన దగ్గర నుండి ఆలయ ప్రతిష్టను దెబ్బ



తినే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇతను కావాలనే కార్తీక మాసం వారం రోజుల్లో మొదలు అవుతుందని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని తెలిపారు. దీనిపై ఆలయ అధికారి ఉప కమిషనర్ లీలా కుమార్ సమగ్రహణ విచారణ జరిపి ఆలయానికి వచ్చే భక్తుల మనోభాలను దెబ్బతీస్తున్న ఇతనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## దాత్తాత్త్యేని వార్షికోత్సవం



**తెనాలి రూరల్ న్యూస్:** రూరల్ గ్రామమైన నందివెలుగు లోని శ్రీ సాయి క్షేత్రం,12వ వార్షిక మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ బాబాచ వారికి మరియు దత్తాత్రేయ స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ సుగంధ ద్రవ్యాధి సహిత పంచామృత అభిషేక క కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా వందలాది మంది భక్తుల సమక్షంలో జరిగింది. సాయి నామ సంకీర్తన తో బాబా దర్శనార్థ మై వచ్చిన భక్తులు పరవశించి నారు. శ్రీమతి శారదా చలపతి బృందం చే శ్రీ సాయినాధుని సంకీర్తనా అమృతాన్ని కన్నుల విందుగా అందరూ తిలకించి శ్రవణానందాన్ని పొందారు. మధ్యాహ్న హారతి ని తెనాలి నుంచి వచ్చిన శ్రీ వెంపటి చిన సత్యనారాయణ గారు పాడగా భక్తులు పరవశానందాన్ని పొందారు. హారతి అనంతరం వందలాది మందికి అన్న ప్రసాద వితరణ కావించారు. సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీ సాయినాధుని ఊరేగింపు ఉత్సవాన్ని నందివెలుగు పురవీధుల్లో అత్యంత వైభవంగా సన్నాయి మేళాలతో, కీర్తనలతో, కోలాటాలతో, నృత్యాలతో షిరిడి వైభవం నందివెలుగు గ్రామానికి వచ్చిందా అన్నట్లుగా ఎంతో ఆనందంతో పరవశంతో కన్నుల పండుగగా జరిగింది. శ్రీ సాయి క్షేత్రం సాయినాథుడు సాక్షాత్తు షిరిడీ నుండే ఇక్కడకు నందివెలుగు కు వేంచేసినాడ? అన్నట్లుగా చాలామంది భక్తులు పరవశించి వేనోళ్ళ పొగిడినారు.శ్రీ సాయినాధుని కీర్తనలతో నందివెలుగు గ్రామం పులకించిపోయింది. సాయంత్రం సంధ్య హారతి మరియు దసరా ఉత్సవాలలో బాల బాలికలు కు నిర్వహించిన బాబా సచ్చరిత్ర మరియు శ్రీ సాయిబాబా పై క్విజ్ మొదలగు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. శ్రీ సాయిబాబా పవళింపు సేవ అనంతరం సేజ్ హారతి తో సేజ్ ఆరతి తో కార్యక్రమాలను ముగించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీ సాయి క్షేత్రం చైర్మన్, ఆదిపూడి సాయిరాం,గుంటూరు.ఏ సాంబశివరావు, కటేవరం. వెంపటి చిన్న సత్యనారాయణ,తెనాలి. శ్రీనివాస్ బాబు, కుంచారం,శారదా చలపతి ,శ్రీవల్లి అన్నపూర్ణ, సుకుమార్,కుమారి పార్వతి, సిహెచ్ పద్మావతి, ఎంవి ఎల్ సాయి కృష్ణ , ఎంవియల్ ఫణి కృష్ణ, మొదలైన వారు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మృతి



**తెనాలి మేజర్ న్యూస్:** పట్టణ పెన్షనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పూర్వ శ్రీ వెంకటేశ్వర థియేటర్ యజమాని, పట్టణ ప్రముఖుడు, ఉయ్యూరు రాజేంద్రప్రసాద్ (92),రోడ్ ప్రమాదం లో మృతి చెందారు. ఆయన గత కొంతకాలం గా హైదరాబాద్ లో ఉంటూ, అప్పుడప్పుడు తెనాలి వస్తూపోతూ వున్నారు. ఈ క్రమంలో,ఆదివారం తెనాలి నుండి హైదరాబాద్ వెళుతూ,మార్గమధ్యలో నందిగామ వద్ద జరిగిన ప్రమాదంలోతీవ్రంగా గాయపడగా, వెంటనే విజయవాడ లోని, ప్రముఖ వైద్యశాలలో చేర్చారు. చికిత్స తీసుకుంటు సోమవారం మృతి చెందారు.ఆయన భౌతికకాయాన్ని మంగళవారం, తెనాలి లోని స్వగృహనికి తీసుకువచ్చారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహిస్తామని, ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన, పెన్షనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గానే, కాకుండా మహాప్రస్థాన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గా కూడా వ్యవహారించారు.పట్టణం లో బజాజ్ చేతక్ స్కూటర్ ను తొలిగా కొనుగోలు చేసిన వ్యక్తి గా చెప్పుకుంటారు. వీరికి నలుగురు కుమార్తెలు , ఒక కుమారుడు, మనుమ సంతానం కలరు.ఇటీవల జరిగిన పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశనికి కూడా హాజరయ్యారు. వీరి మృతికి అసోసియేషన్ నాయకులు, స్నేహితులు, పలువురు వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలిపారు.

## వార్డుల్లో సమస్యలకు తొలి ప్రాధాన్యం



**తెనాలి టౌన్ న్యూస్:** వార్డుల్లో సమస్యలకు తొలి ప్రాధాన్యం ఇస్తామని,మునిసిపల్ చైర్మన్ పేర్కొన్నారు.పట్టణం లోని చంద్రబాబు నాయుడు కాలనీ నందు మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ వార్డును పర్యటించి వార్డులో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటిని పరిష్కారించేలా అధికారులకు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ .పెద్దలంక లక్ష్మి లావణ్య మరియు మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్, ఇతర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులుయిస్తాం

**తెనాలి టౌన్ న్యూస్ :** రాబోయే దీపావళి పండుగ సందర్భంగా,క్రాకర్స్ స్టాల్స్ కోసం సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇస్తామని తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. స్థానిక విఎస్ఆర్ కాలేజీ మరియు జెఎంజె కాలేజీ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్ , తహసీల్దార్.అలాగే దుకాణదారులు సహకరించాలని కోరారు..



## మెప్మా ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు





**తెనాలి టౌన్ న్యూస్:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఇటీవల(అక్టోబర్ 10 వ తేది నుండి అక్టోబర్ 20 వ తేది వరకు) జరిగిన అఖిల భారత ఎస్ఏఆర్ఎస్ ఎగ్జిబిషన్ విజయనగరంలో ఆంధ్ర ప్రదేశ్ నుండి మెప్మా ద్వారా 28 స్టాల్ లలో 47 స్వయం సహాయక సంఘ సభ్యులు వారు తయారు చేసిన ఉత్పత్తులతో అన్ని జిల్లాల నుండి వచ్చి ఎగ్జిబిషన్ నందు పాల్గొనటం జరిగినది. పది రోజులకు గాను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యుల ఉత్పత్తులు రూ. 45,73,857/- అమ్మకాలు జరిగి తద్వారా లాభం రూ. 9,14,771/-వచ్చింది.ఈ మొత్తం లాభం లో అత్యధికంగా గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన సయ్యద్ నహరే నిగర్ సుల్తానా, శుభానల్లా ఎస్హెచ్ జి సంఘ సభ్యురాలు తయారు చేసిన క్రిస్టల్ బ్యాగ్ మరియు ఆర్టిఫిషియల్ జ్యూయలరి ఉత్పత్తుల ద్వారా రూ. 2,67,000/- అమ్మకాలు చేసి ఎగ్జిబిషన్లో పాల్గొన్న ఎస్హెచ్జి ల అందరికన్నాఅధికంగా అమ్మకం చేయటం జరిగింది. దీనిని గుర్తించిన మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీ ఎన్ తేజ్ భరత్, మెప్మా ప్రధాన కార్యాలయానికి పిలిపించి ఆమె తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి అభినందించడం జరిగింది. దీనితో పాటు ఆమెతో పాటు పనిచేసే గ్రూప్ సభ్యులు అందరికి కలిపి ఒక గ్రూప్ యూనిట్ పెట్టుకొనేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# గురువింద సామేత తీరులో వైసిపి రోజా విమర్శలు..

- జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి.
- పవన్‌కళ్యాణ్‌పై రోజా విమర్శలను ఖండించిన బాలాజి .



**చిలకలూరిపేట మేజర్ న్యూస్:** జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే మహిళా మంత్రిగా ఉండి కూడా నోరు మెదపని వైసీపీ నాయకులు ఆర్కే రోజా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకు దిగడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన విమర్శలను ఖండించారు. ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ కీచకుల కబంధ హస్తాల్లో మహిళలు, బాలికలు అనుభవించిన నరకం మరిచిపోలేదని, రోజా వ్యవహారం గురివిందసామేతను గుర్తు చేస్తుందని వెల్లడించారు.నిత్యం ప్రజాసేవలో ఉండి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడుతున్న పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే జనసైనికులు సహించరన్నారు.

**గత ఐదు సంవత్సరాల్లో రోజా చేసిందేమిటి?**

వైసీపీ పాలనలో ఎమ్మెల్యేగా, మంత్రిగా రోజా ప్రజా సమస్యల విషయంలో ఎప్పుడూ స్పందించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. నాడు మహిళలపై నిత్యం దాడులు జరుగుతున్నా జబర్ దస్త్ కామెడీ షోకు జడ్జిగా ఆమె నిత్యం యమాబిజీగా ఉండేవారని గుర్తు చేశారు.తాను అధికారంలో ఉన్నసమయంలో ఏం చేశారో మరచిపోయి ఇప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల షూట్ ల గురించి మాట్లాడటంతోనే రోజా తీరు తప్పులెన్నటమే తెలిసిన వారికి తమ తప్పులు కనిపించవని వేమన ఎప్పుడో చెప్పారని వెల్లడించారు. చంద్రబాబు అన్ స్టాపబుల్ టాక్ షో కోసం షూటింగ్ లో పాల్గొనడం, పవన్ కల్యాణ్ సినిమాలలో నటించడం తప్పని ఆమె విమర్శిస్తున్నారని, . షూటింగ్ లలో పాల్గొనే వారికి రాజకీయాలెందుకని ప్రశ్నించారని, మరి గత ఐదేళ్లుగా రోజా చేసిందేమిటని బాలాజి ప్రశ్నించారు. . జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే నోరు మెదపకుండా, ఇప్పుడు పవన్ కళ్యాణ్‌పై వేలెత్తి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనకపడేసి గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చారని విమర్శించారు.రాష్ట్రంలో ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే కారణమన్నారు.

**మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం చర్యలు...**

కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుడిని పట్టుకోవడానికి 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు ద్వారా దోషులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మహిళల భద్రత గురించి జగన్ ఏనాడైనా డిజిపితో మాట్లాడారా? అని ప్రశ్నించారు.

# ఉచిత గ్యాస్ వస్తుందోచ్..!

(మొదటిపేజీ తరువాయి)

అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. అయితే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం.. దరఖాస్తు, అర్హతలు, డాక్యుమెంట్లు ఏమేం కావాలో కూడా కొంత సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే

ఈ పథకానికి ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం ప్రయోజనం పొందేవారు అర్హులు. మిగతా వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.. దీనిపై ప్రభుత్వం నుంచి కొంత స్పష్టత రావాల్సి ఉంది. మరో రెండు రోజుల్లో విధి విధానాలు వచ్చే అవకాశం ఉంది. ఉజ్వల గ్యాస్ లబ్దిదారులకు సులభంగా ఈ సిలిండర్ల పథకం అమలవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండి.. ఆర్థికంగా వెనకబడినవారంత అర్హులే. బీపీఎల్ కుటుంబాలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారిని ప్రమాణికంగా తీసుకోనున్నారు. ఆధార్ కార్డ్, గ్యాస్ కనెక్షన్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, రేషన్%ఎ% కార్డ్, మొబైల్ నంబర్, కరెంట్ బిల్లు, నెటివిటి సర్టిఫికెట్‌లు రెడీ చేసుకుంటే మంచిదని అధికారులు చెబుతున్నారు.. ఈ మూడు ఉచితం సిలిండర్ల (దీపం) పథకం కింద మూడు సిలిండర్ల కోసం ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. డాక్యుమెంట్స్‌లో ఉన్న విధంగా పేరు, చిరుమానా రాయాలి. అనంతరం డాక్యుమెంట్స్ ఫొటోలు అప్ లోడ్ చేయాలి. చివరగా యాక్సెప్ట్ చేసి, సబ్ మిట్ చేయడంతో దరఖాస్తు పూర్తవుతుంది. ఈ అప్లికేషన్‌లను అధికారులు పరిశీలించి.. అర్హుల జాబితాను సిద్ధం చేస్తారు.. ఆయా గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ జాబితాలను ప్రదర్శించాలని భావిస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. స్పష్టం చేశారు.ఆర్థిక ఇబ్బందులున్నా సరే ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నామని.. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉచిత సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. తమకు పథకం అందలేదనే మాట అర్హుల నుంచి రాకూడదని అధికారులకు సూచించారు.

**ఏపీ ప్రజలకు ప్రభుత్వం దీపావళి కానుక..** రాష్ట్రవ్యాప్తంగా ఈ మూడు సిలిండర్ల పథకం అమలు చేస్తే.. ప్రభుత్వంపై ఏడాదికి రూ.2,684 కోట్ల చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.13,423 కోట్లవుతుందని భారం పడుతుందని అంచనా వేశారు. ప్రస్తుతం గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.876 ఉంటే.. ఇందులో రూ.25 రాయితీ లబ్ధిదారు అకౌంట్‌లో జమ అవుతోంది. మిగిలిన రూ.851 లబ్ధిదారుల అకౌంట్‌లో జమ చేస్తారు. లబ్ధిదారులు ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఒక సిలిండర్ పొందేలా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఈ నెల 23వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో ఈ ఉచిత సిలిండర్ల పథకానికి ఆమోదం. తెలపమన్నారు. అనంతరం ఇది విధానాలను, మార్గదర్శకాలను, లబ్ధిదారుల అర్హతలను నిర్దేశిస్తూ ఉచిత గ్యాస్ ను అందజేస్తారు.

# చక్కగా ఉన్న గృహ నిర్మాణాలు

## కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డిడి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రెండు లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ తో నిర్మించిన గృహ నిర్మాణాలు చక్కగా వున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గవా ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పెదనందిపాడు మండలం వరగాని గ్రామంలో నిర్మించిన ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన గ్రామీణ్ పథకం క్రింద నిర్మించిన గృహాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గవా ప్రసాద్, కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. రాజాబాబు, చీఫ్ ఇంజనీర్ జి.వి.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, జారండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు, గృహనిర్మాణ శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ముందుగా పియంఏవై - జి (2021-22 సం) క్రింద ఇల్లు నిర్మించుకున్న వ్యవసాయ కార్మికులు కొరివి సుమన్, ఆరుమల్లా మరియమ్మ గృహాలను పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అలాగే కట్టా నాగేశ్వరరావు ఇంటిని (2017-18 సం), కట్టా నాగరాజు లు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించి నాగరాజు తల్లి మాణిక్యమ్మ తో మాట్లాడారు. నాల్గు సంవత్సరాల క్రితం పియంఏవై - జి పథకం క్రింద ఇల్లు మంజూరు అయిందని , బిల్లు రానందున ఇంటి నిర్మాణం పూర్తి కాలేదని ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గవా ప్రసాద్ కు మాణిక్యమ్మ తెలిపారు. వరగానీలో పియంఏవై - జి పథకం క్రింద నిర్మించిన ఇళ్లను పరిశీలించి బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన సభలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీకే ఇంటి నిర్మాణానికి ఋణం అందిస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గవా ప్రసాద్ కు తెలిపారు. ప్రతి పేద వారికి సొంత ఇల్లు వుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందన్నారు. సభలో హౌసింగ్ అధికారులు మాట్లాడుతూ వరగాని గ్రామంలో 2016-17 సంవత్సరంలో పియంఏవై - జి పథకం క్రింద 38 ఇల్లు , 2017-18 లో ఒకటి , 2021-22 లో 22 ఇల్లు కలిపి మొత్తం 61 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని , ఇందులో 17 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయినాయని , మిగిలినవి వివిధ దశలలో వున్నాయని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాలు ఎందుకు పూర్తి కాలేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గవా ప్రసాద్ లబ్దిదారులను ప్రశ్నించగా , పంట నష్టం జరిగి నష్టాలు రావడం వలన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేకపోయామని లబ్దిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ గ్రామీణాభివృద్ధి శాఖ చాహద్ , ఎస్.ఈ హౌసింగ్ శాఖ జయరాం చారి , పీడీ హౌసింగ్ జె. వి. ఎస్. ఆర్. కె. వి. ప్రసాద్ . ఇ.ఇ ఏ. శంకర రావు, ఎస్. ఈ హౌసింగ్ తెలంగాణ చైతన్య కుమార్ , ఐదు రాష్ట్రాల ప్రతినిధులు . గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యాశాఖ సమీక్ష



**గుంటూరు మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం జెడ్పీ సీఈవో శ్రీ జ్యోతి బసు అధ్యక్షతన గుంటూరు, పల్నాడు, బాపట్ల, జిల్లాల విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెని క్రిస్టినా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జిల్లా పరిషత్ యాజమాన్యం తరుపున పదోవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేసే విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ ను డిసెంబర్ 10 వ తారీకు లోగా విద్యార్థులకు అందించేలా ప్రణాళికలను రూపొందించాలి అని చైర్ పర్సన్ క్రిస్టినా అధికారులను ఆదేశించారు. 2024 సంవత్సరానికి గాను సుమారు 34,573 స్టడీ మెటీరియల్ అవసరం వుందని విద్యా శాఖ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం 100% పాస్ పర్సంటేజ్ సాధించేలా స్టడీ మెటీరియల్ వుండాలి అని తెలిపారు. ముఖ్యం గా జిల్లా వ్యాప్తం గా నిస్నాతులైన అధ్యాపకులతో మెటీరియల్ తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణ రావు డిప్యూటి సీఈఓ కృష్ణా మరియు జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# గ్లోబల్ డ్రోన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- వరదల సమయంలో డ్రోన్ల వినియోగం సరికొత్త విప్లవం..
- 1996లోనే విజన్-2020 దిశగా ఆలోచించిన దార్శనికుడు చంద్రబాబు..
- సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ.
- రాబోయే 20 ఏళ్లలో 200కు పైగా విమానాశ్రయాలు..
- మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీతో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి.. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉపయోగపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళగిరి సి.కె. కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విజనరీ డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని.. ప్రపంచ డ్రోన్ హబ్ గా ఏపీ ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ వరదల సమయంలో డ్రోన్ల వినియోగంతో అత్యవసర సేవలు అందించడం సరికొత్త విప్లవమని తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని.. దేశవ్యాప్తంగా అందరూ నేడు అమరావతి వైపే చూస్తున్నారన్నారు.

**ఏపీలో తొలిసారిగా డ్రోన్ సమ్మిట్-2024..** ఢిల్లీ తర్వాత అమరావతిలోనే డ్రోన్ సమ్మిట్-2024 నిర్వహించడం జరుగుతోంది. రెండ్రోజులపాటు నిర్వహించే డ్రోన్ సమ్మిట్ ను గ్రాండ్ ప్రారంభించడమే గాక దేశానికే అమరావతిని డ్రోన్ కేపిటల్ గా చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఏపీకి ధన్యవాదాలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1996 లోనే సీఎం చంద్రబాబు విజన్-2020 తీసుకొచ్చారు. ఇప్పుడు డ్రోన్ల సద్వినియోగంలోనూ అదే దూరదృష్టితో ముందుకెళ్తున్నారు. చంద్రబాబు ఎప్పుడూ భావితరాల భవిష్యత్ గురించే ఆలోచిస్తారు.

**చంద్రబాబు నిర్ణయాల వల్లే వరల్డ్ క్లాస్ సిటీగా హైదరాబాద్**

సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల వల్లే హైదరాబాద్ వరల్డ్ క్లాస్ సిటీగా ఆవిర్భవించింది. చంద్రబాబు యువతరానికి ఒక మార్గదర్శి అయితే నాకు ఒక మెంటర్‌గా ఉన్నారు. 36 ఏళ్లకే నన్ను కేంద్ర కేబినెట్‌కి పంపించారు. యువతని ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారనేందుకు ఇదే ఒక మంచి ఉదాహరణ. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం తన నివాసంలో అందజేసారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన పొన్నూరు శ్రీనివాసరావుకు 1,22,799, చిలకలూరిపేట మండలం పసుమర్తి గ్రామానికి చెందిన షేక్ గౌసుల్‌కు 67,000, కోమటినేనివారిపాలెం గ్రామానికి చెందిన మద్దాల సాంబశివరావు 1,09,258, నాదెండ్ల మండలం చిరుమామిళ్ళ గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బీకి 20,000, నాదెండ్ల గ్రామానికి చెందిన కె. కిరణ్ కుమార్ కు 20,675, కొరివి రాజమ్మకు 2,17,200 తుబాడు గ్రామానికి చెందిన షేక్ ముబీనా కుమార్తె కు 1,20,000, సాతులూరు గ్రామానికి చెందిన బండారు వెంకట రమణకు 35,000, పాస్టం కళావతి కు 23,920, తూబాడు గ్రామానికి చెందిన షేక్ నజీర్ కు 20, 000అదే విధంగా నందిగం సుజన బాబు కు 45,000, చెన్ను వెంకట రమణకు 23,920 కి చెందిన చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలిండియా ఫెన్సింగ్ పోటీలకు ముప్పాళ్ళ విద్యార్థిని



**ఈపూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచంతో పోటీ పడుతూనే క్రీడలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ బిపిఈడి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని గమిడి సబిత ఈనెల 21న డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలో జరిగిన పెన్సింగ్ పోటీలలో పాల్గొని ఆల్ ఇండియా పోటీలకు ఎంపికై నవంబర్ 6 నుండి జమ్మూ లో జరిగే యూనివర్సిటీ ఆఫ్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ చుండు వెంకటరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చుండు వెంకటరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని, శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందని,ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారన్నారు. అనంతరం ఆలిండియా ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థిని గమిడి సబితను కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ మేదరమెట్ల రామ శేషగిరిరావు,అధ్యాపకులు బలరాం నాయక్ ఎం దాసు సిహెచ్ అరవింద్ వంశీ తదితరులు అభినందించారు.

## సభ్యత్వం నమోదు చేసుకోండి : ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 26 వ తేది నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. కేవలం రూ 100 చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ 5 లక్షల ప్రమాద భీమా తో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్య, ఉపాధి కోసం సాయం చేకూరుతుందన్నారు. సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అమర జవాన్‌కు ఘన నివాళి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన అమర జవాన్ శాఖమూరి మురళీకృష్ణ విగ్రహానికి పోలీసులు పూలదండలు నివాళు లర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ పోలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసు అమరుల స్ఫూర్తితో చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహిస్తామన్నారు. మురళీకృష్ణ త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఎస్ఐ గారైన షేక్ అమిరుద్దీన్, సిబ్బంది ఉన్నారు.

# సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసిన వారంతా అడ్రస్ లేకుండా పోయారు





- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు
- శాంతి ఆశ్రమంలో సకల సాంస్కృతిక కళాకారుల గురువుల ఆత్మీయ సమ్మేళనం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** దేశంలో సనాతనధర్మం జోలికొచ్చిన వారంతా అడ్రస్ లేకుండా పోయారని, అందుకు రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలే నిదర్శనమనీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆలయాలు, అర్చకులపై దాడులతో పాటు సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని కుట్ర చేసిన అయిదేళ్ల జగన్ పాలనకు ప్రజలే సరైన గుణపాఠం చెప్పడమే అందుకు నిదర్శనమన్నారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లిలోని శాంతి ఆశ్రమంలో మంగళవారం సకల సాంస్కృతిక కళాకారుల గురువుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, డాక్టర్ గజల్ శ్రీనివాస్ పాల్గొనీ ప్రసంగించారు. ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ప్రపంచదేశాలకు భారతీయ సనాతన ధర్మం ఆదర్శనీయమన్నారు. టెలిస్కోప్ లేనప్పుడే మనదేశంలో గ్రహగతులను లెక్కగట్టి చెప్పారన్నారు. సనాతన ధర్మం ద్వారా చెప్పిన విషయాలే అలా అనేకమంది శాస్త్రవేత్తలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. పొరుగువారిని ప్రేమించమని, ఇతరులకు సహాయం చేయమని సనాతన ధర్మంలోనే చెప్పారన్నారు. అన్నిమతాలను గౌరవించడం కూడా సనాతన ధర్మమేనన్నారు. అందుకే మన ధర్మాన్ని ఎంత ముందుకు తీసుకెళ్తే అంతగా అభివృద్ధిలో ముందుంటామన్నారు. శాంతి, సంతోషాలకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్, పల్నాడు నిలయం అవుతుందని ఆకాంక్షించారు. హిమాలయ గురూజీ శాంతి ఆశ్రమం ఏర్పాటు చేసినప్పటి నుంచి వినుకొండ యజ్ఞాలు, యాగాలకు నిలయమైందన్నారు. సుమారు 352 దినుసులతో యజ్ఞాలను నిర్వహించారన్నారు. దసరా సందర్భంగా రాజశ్యామల యాగం చాలా గొప్పగా నిర్వహించడం ప్రత్యేక విశేషమన్నా రు ఎమ్మెల్యే జీవీ. ఈ ప్రాంతం నుంచి శాంతి, సంతోషాలు దేశమంతా వ్యాప్తి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గడిచిన అయిదేళ్ల వైకాపా పాలనలో దేవాలయాలపై దాడులు జరిగినా, రథాలను తగులబెట్టినా పట్టించుకోకుండా దుర్మార్గంగా వ్యవహరించిన వారంతా అడ్రస్ లేకుండా పోవడం దేవుడి లీలగానేని అభిప్రాయపడ్డారు. వైకాపా హయాంలో వందల కోట్ల విలువైన దేవాలయ ఆస్తులను కబ్జా చేశారని మండిపడ్డారు. ఇదే సందర్భంగా ఆలయాల్లో ఉండే అర్చకులకు జీతాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే జీవీ, చంద్రబాబు వచ్చిన తర్వాతే మసీదుల్లో పనిచేసే ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తే అందరూ సంతోషంగా ఉంటారన్నారు. కులాలు, మతాల మధ్య ఐక్యత ఉండాలని కోరారు. హైందవ ధర్మపరిరక్షణే ధ్యేయంగా, సనాతన ధర్మప్రచారమే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లి పది కాలాలపాటు భావితరాలకు కూడా ఒక మంచి అభివృద్ధిని, శాంతిని అందించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్,బిజెపి నాయకులు మేడం రమేష్ పలువురు గురూజీలు కళాకారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ నమోదుపై స్పెషల్ డ్రైవ్ : మున్సిపల్ చైర్మన్ రఫాని



**చిలకలూరిపేట, మేజర్న్యూస్ :** చిలకలూరిపేట స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ హాలు నందు పట్టణంలోని డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లతో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు, గతంలో డ్వాక్రా రుణాల మంజూరు పై రిసోర్స్ పర్సన్‌లపై వచ్చిన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేసారన్నారు. ఎటువంటి ఆరోపణలు రాకుండా డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్‌లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని చైర్మన్ రఫాని సూచించారు. పట్టణంలో ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల కరుణ, మెప్మా సిఓలు మద్దూరి మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, వనజ ,భూలక్ష్మి ,అషాలత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో భేష్ : సెంట్రల్ టీం ఆఫీసర్ రోహిత్






**మాచవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలపై కేంద్ర బృందం మాచవరం మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామాలను మంగళవారం సందర్శించడం జరిగిందని సెంట్రల్ టీం మానిటింగ్, ఎవల్యూషన్ ఆఫీసర్ లోహిత్ అన్నారు. గంగిరెడ్డిపాలెం సచివాలయం, శ్రీ రుక్మిణి పురం సచివాలయాల్లో, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్న ప్రజలతో పథకాలు అమలపై మీ స్పందన ఏ విధంగా ఉందని లబ్ధి పొందుతున్న వారినీ తెలుసుకున్నారు. గంగిరెడ్డి పాలెం లోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా హార్టికల్చర్ జామ వివిధ పనుల తోటలను కేంద్ర బృందం సభ్యులు సందర్శించి, రైతులను పండ్ల తోట దిగుబడి ఏ విధంగా ఉంది, ఏమన్నా లబ్ధి పొందారని అడిగి తెలుసుకుని సంతోషాన్ని వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన డ్వాక్రా గ్రూపు లోన్స్ సామాజిక పింఛన్లు హౌసింగ్ పంచాయతీరాజ్ సిసి రోడ్లు సచివాలయ నిర్మాణాలను స్వయంగా బృందం సభ్యులు స్థానిక మండల స్థాయి అధికారులతో వెళ్లి చూడటం జరిగిందని రోహిత్ అన్నారు. గ్రామ సభల్లోని కేంద్ర ప్రభుత్వ పథకాలైన హౌసింగ్ లోన్స్ సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వ అనేక పథకాలు చాలా ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై తనిఖీలు నిర్వహించి, ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర బృందం తోపాటు ఎంపీడీవో పి శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీ డి మల్లికార్జునరావు, హౌసింగ్ డిఇ శ్రీనివాస్ నాయక్,యు .ఓ.ఆర్ .డి. డి వెంగళరావు, మండల పరిషత్ సూపర్డెంట్ ప్రసాద్,ఏపీవో వెంకటేశ్వర్లు, వెలుగు సిసి సీతారామయ్య, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

## ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం నరసరావుపేట మండలంలోని పమిడిపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి, జిల్లా ఉద్యన అధికారి రమణారెడ్డి, సైంటిస్ట్ నగేష్,, ఏపిఎంఐపి పిడి ఆంజనేయులు, డిడిఏ శివకుమారి,, డిపిఎం అమలకుమారి, ఏడిఏ మస్తానమ్మ,, ఏఓ నరేంద్రబాబులతో కలిసి ప్రభుత్వం ప్రకటించిన ఎలుకల నివారణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు పూనాటి శ్రీనివాసరావు,, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రైతులకు పెద్ద పీఠ వేసి వారికి అవసరమైన సాగులో ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. వరి వంటి ప్రధాన పంటలలో ఎలుకల సమస్య ఎక్కువగా ఉంటుందన్నారు. దిగుబడుల పై ప్రభావం చూపి రైతులకు పెద్ద ఎత్తున నష్టం కల్గిస్తుందని ఆవేదన వ్యక్తం చెసారు. .ప్రభుత్వం ఎలుకల నివారణకు అవసర మైన బ్రోమోడయోలిన్ మందును నూరు శాతం రాయితీపై సరఫరా చేస్తుందన్నారు.. విషపు ఎరను ఏ విధంగా తయారు చేసుకోవాలో ఆయన స్వయంగా వ్యవసాయశాఖధికారులతో కలిసి రైతులకు వివరించారు. పొలం గట్ల పై ఎలుక బొరియలో మందు పొట్లం పెట్టే విధానాని ప్రత్యక్షంగా చేసి చూపించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, శాస్త్రవేత్త నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి -పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**నరసరావుపేట :మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా – 2024 సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు జిల్లాలోని మండలాల వారిగా యాక్సిడెంట్ల నివారణకు చేపట్ట వలసిన పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంగళవారం వివరించారు. ఈ సందర్భంగా అయనఅట్లాడుతూ గంజాయి నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నమన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం, విశ్రాంతి లేకుండా ఎక్కువ దూరం వాహనం నడపడం, వ్యతిరేక దిశలో ప్రయాణించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక పోవడం, అతివేగం, యూ టర్న్ తీసుకునేటప్పుడు చుట్టూ వున్న వాహనాలను గమనించక పోవడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతా నియమాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అదేవిధంగా వాటిపై వారి కుటుంబ సభ్యులకు మరియు చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు.కుటుంబంలో ఏ వ్యక్తి అయినా ప్రమాదానికి గురైనా లేదా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బాధితులకు తగిన ధైర్యం చెప్పి, క్షతగాత్రులకు త్వరితగతిన వైద్యసహాయం అందే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారులు సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన చట్టపరమైన ఉల్లంఘనలకు ఎవరూ పాల్పడకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు దిగువ పేర్కొన్న సూత్రాలు తప్పకుండా పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపకూడదన్నారు. వాహనాలు నడుపునప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు. సెల్ ఫోన్ మాట్లడుతూ వాహనాలు నడుపరాదన్నారు. అతివేగంతో వాహనాలు నడుపకూడదని చెప్పారు. తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలన్నారు. జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా లైన్ డిసైప్లయిన్ పాటించాలని సూచించారు. శ్రద్ధతో వాహనాలు నడపాలన్నారు. వాహనాలు ఓవర్ టేక్ చేసే సమయంలో తప్పనిసరిగా అద్దాల గమనించాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య సహాయం అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రీ సర్వే రెవిన్యూ గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కరించుకోండి. తాసిల్దార్ క్షమారాణి




**మాచవరం, మేజర్ న్యూస్ :** రెవెన్యూ గ్రామసభల ద్వారా భూ రీ సర్వే పై తమ సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభ ద్వారా పరిష్కరించవచ్చునని మండల తాసిల్దార్ క్షమారాణి అన్నారు మాచవరం మండలం కొత్తపాలెం గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి 12 భూ రీ సర్వే అర్జీలు అందాయన్నారు. వాటిని వెంటనే సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ యామని బ్రహ్మయ్య , మాజీ సర్పంచ్ జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు, యామిని రామారావు, మండలసర్వేర్ సాల్మన్ రాజు విఆర్వోలు ,వీఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎలుకల నివారణతో... మెరుగు పడనున్న దిగుబడి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** సాగులో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం లో భాగంగాబ్రోమోడయోలీన్ అనే ఎలుకల మందును రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా అందిస్తోందని సత్తెనపల్లి , ముప్పాళ్ళ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు శ్రీధర్ , అరుణలు పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో వరి సాగు విస్తీర్ణం ఆధారం గా మందు పంపిణీ చేస్తున్నారు. సత్తెనపల్లి మండల పరిధిలో భృగుబండ గ్రామం నందు గ్రామ సభలో పాల్గొని సాముహిక ఎలుకల నిర్మూలన గురించి రైతులకు ఏవో శ్రీధర్ రెడ్డి వివరించారు. ఏ ఓ మాట్లాడుతూ బ్రోమోడయోలీన్ అనే ఎలుకల మందు విషపు ఎరను రైతుల ద్వారా తయారు చేయించి వరి పండించే రైతులకు పొలం గట్లపై ఎలుక కన్నాల వద్ద పెట్టాలన్నారు. అదే విధంగా ప్రతి రైతు సేవా కేంద్రం నందు బ్రోమోడయోలీన్ అనే ఎలుకల విషపు ఎరను తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ' సామూహిక ఎలుకల నివారణ ' కార్యక్రమం నిర్వహించారు.

**ముప్పాళ్లలో..**

మండల వ్యవసాయ అధికారి యమ్.అరుణ మాట్లాడుతూ హెక్టారుకు బ్రోమోడయోలిన్ 10 గ్రా.చొప్పున , 100 గ్రా. విషపు ఎరా తయారీకి, 2 గ్రాముల బ్రోమోడయోలిన్ మందును ,96గ్రాముల నూకలు. 2 గ్రాముల నూనె కలిపి ఒక్కొక్క సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున విషపు ఎరను పొట్లాలు కట్టి బొరియల్లో వేయాలన్నారు. ఈ విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో విషపు ఎరను తయారు చేసి రైతులందరికీ అందించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులందరూ విషపు ఎరను తయారు చేసుకొని అందరూ రైతులు ఒక్కేసారి విషపు ఎరను ఉపయోగించడం ద్వారా సామూహికంగా ఎలుకలను నివారించి ఎలుకల ద్వారా వచ్చే నష్టాన్ని తగ్గించుకొని మంచి దిగుబడులు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కె-రిడ్జ్ స్కూల్‌కు సీబీఎస్ఈ బోర్డు గుర్తింపు




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కె-రిడ్జ్ స్కూల్ కు సెంట్రల్ బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ ఈ) గుర్తింపు రావటం స్కూల్ ఎదుగుదలకు కీలకమైన ముందడుగని ఆ స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. కె- రిడ్జ్ స్కూల్ కు న్యూఢిల్లీ నుండి సీబీఏస్ఈ బోర్డు గుర్తింపు వచ్చిన సందర్భంగా మంగళవారం స్కూల్లో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఏస్ఈ బోర్డు న్యూఢిల్లీ నుండి వచ్చిన అధికారులతో విద్యా ప్రామాణికత మరియు ఇతర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఈ అనుబధం మంజూరైదని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ జి.బర్నబాస్ మాట్లాడుతూ కె-రిడ్జ్ స్కూల్ కు సెంట్రల్ బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఏస్ఈ) న్యూఢిల్లీ నుండి అధికారికంగా అనుబంధం పొందిదని చెప్పారు. తమ స్కూల్ నందు ఆధునిక విద్యా విధానాలతో పాటు మౌలిక వసతులు మరియు విద్యార్థులకు అందించే సమగ్ర విద్యా శిక్షణను చూసి న్యూఢిల్లీ నుండి వచ్చిన బోర్డు అధికారులు అభినందించారని తెలిపారు. సీబీఏస్ఈ అనుబధం ద్వారా విద్యార్థులకు దేశావ్యాప్తంగా వున్నా సమాన శిక్షణ విధానాలు అందుబాటులోకి వస్తాయాన్నారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా వున్నా విద్యా కార్యమాలలో తమ కె - రిడ్జ్ స్కూల్ విద్యార్థులు పాల్గొనటానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, క్యాంపస్ ఇంచార్జి కోట బాపూజీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ హేమంత్, అధ్యాపకులు తది తరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్యకర్తలకు చెక్కులు పంపిణీ చేసిన గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల సందర్భంగా జరిగిన ఘర్షణలలో తెలుగుదేశం మరియు జనసేన వర్గీయుల దాడిలో గాయపడిన వైఎస్ఆర్ సీపి కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో మంగళవారం చెక్కులను పంపిణ్ణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహనరెడ్డి తరఫున జరిగిన ఎన్నికల్లో టీడీపీ మరియు జనసేన పార్టీ వర్గీయుల దాడిలో గాయపడిన మాబుసుభాని, భాషాలకు ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ఈరోజు పంపిణీ చేశామన్నారు. గతంలో కూడా కొంగితాల రామయ్య మరియు కోప్పనబోయిన శ్రీనివాసరావులకు కూడా ఆర్థిక సహాయం చేయడం జరిగిందని చెప్పారు. పమిడిపాడు గ్రామంలో ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాయపడిన కార్యకర్తలకు రెండున్నర లక్ష రూపాయలు సహాయం చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో పార్టీని అందరం కలిసి బలోపేతం చేసుకుందామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రొంపిచర్లలో పర్యటించిన కోడెల శివరామకృష్ణ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రొంపిచర్లలో మంగళ వారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ పర్యటిం చారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఒక పత్రిక విలేకరి షేక్ హనీఫ్ మాతృమూర్తి హాజరబీ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వం హయాంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. టిడిపికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు వడ్లమూడి శంకరయ్య, గరికపాటి తాతయ్య, మాదినీడి అంజయ్య, శ్రీనివాసరావు, పెద్దినీడి సుబ్బారావు, మందలపు రామారావు, కల్లి మల్లారెడ్డి, నెల్లూరి శ్రీనివాసరావు, పొనుగోటి సాంబశివరావు, పల్లెల వెంకటరత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడి, ఏఓ..**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని గుత్తికొండ గ్రామంలో సామూహిక ఎలు కల నిర్మూలన కార్యక్ర మంలో సహాయ వ్యవసాయ సంచాల కులు, బి.శ్రీకృష్ణ దేవరాయలు, మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, బి. శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ ఎలుకలను సమర్థవంతంగా నివారించుటకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అయినటువంటి సాగు పద్ధతులు, యాంత్రిక పద్ధతులు, జీవ నియంత్రణ పద్ధతులు, మరియు రసాయనిక పద్ధతులు పాటించాలి అని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును 100% శాతం రాయితీపై సరఫరా చేయుచున్నది. అదేవిధంగా విషపు ఎర తయారీ విధానాన్ని కూడా రైతులకు తెలియజేశారు. 1 హెక్టారుకు బ్రోమోడయోలిన్ 10 గ్రాముల చొప్పున 100 గ్రాముల విషపు ఎర తయారీకి, 2 గ్రాముల బ్రోమోడయోలిన్ మందును, 96 గ్రాముల నూకలు మరియు 2 గ్రాముల నూనె కలిపి ఒక్కొక్క సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున విషపు ఎరను పొట్లాలు కట్టి బొరియల్లో వేయాలి. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సామూహికంగా చేపట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సిహెచ్. సాగర్ బాబు, బి. జ్యోతి గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు : ఎంపీడీవో ఉమాదేవి



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు మనందరిలో రావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు. పల్లె వనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నూజెండ్ల లో గల పల్లెవనం పార్కును మంగళవారం ఆమె సందర్శించారు. గతంలో కలకల లాడిన పల్లెవనం పార్కు నేడు పిచ్చి మొక్కలతో నిండుకుంది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెవనం పార్క్ లో ఉన్న పిచ్చి చెట్లను తొలగించి పార్కును సుందరవణంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోగల SWPC షెడ్లను పరిశీలించి షెడ్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవోపీఆర్డి ప్రభాకర్ రావు, ఏపీవో ఆంజనేయరాజు, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి, సతీష్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది గురువరావు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎల్డీవో వెంకటరెడ్డి



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో నిర్వహి స్తున్న ఆధార్ కేంద్రాన్ని పరిశీలి ంచిన డీఎల్డీవో వెంకటరెడ్డి. ఈ సందర్భంగా డిఎల్డివో మాట్లాడుతూ ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవోపీఆర్డి ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ టీఎల్ఎఫ్ అధ్యక్షురాలిగా వెంకాయమ్మ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మొదటి పట్టణ డ్వాక్రా సంఘం టీఎల్ఎఫ్ అధ్యక్షురాలిగా 20వ వార్డుకు చెందిన బొప్పూడి వెంకాయమ్మను ఎమ్మెల్యేడాక్టర్ చదలవాడ అరవిందబాబు నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని ఆమెకు అందించారు. వెంకాయమ్మ ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుకు శాలువాతో సత్కరించి తనకు అప్పగించిన బాధ్యతను బాధ్యతగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రావేళ్ల పెద్ద నాగేశ్వరావు, వాసిరెడ్డి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వరిలో ఎలుకల నివారణకు మందు పంపిణీ





- సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం
- ఏవో సుగుణా బేగం

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ అన్నారు. మండలంలోని రవ్వారం, ముప్పరాజువారిపాలెం, ఉప్పలపాడు రైతు సేవా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని ఆమె పర్యేక్షించారు. రైతులందరూ సామూహికంగా ఒకేసారి ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందు వినియోగించడం వలన వాటిని నివారించుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును వంద శాతం రాయితీపై సరఫరా చేయడం జరుగతుందన్నారు. బ్రోమోడయోలిన్ విషపు ఎర వాడేటప్పుడు విషం కలపని ఎర ద్వారా ఎలుకలను మచ్చిక చేయనవసరం లేదన్నారు. గట్లపై గడ్డి కలుపు లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు. గట్ల సంఖ్యను పరిమాణాన్ని వీలయినంత వరకు తగ్గించడం ద్వారా ఎలుకల నివాస స్థావరాలను తగ్గించవచ్చు అన్నారు. ఒక్కొక్కరుగా మందు పెడితే ఎలుకలు పక్క పొలంలోకి వలస వెళ్లి, మందు ప్రభావం తగ్గాక తిరిగి వచ్చి పంట నష్టం కలిగిస్తాయన్నారు. ఎలుకల మందు కలిపిన నూకలను పేపర్ లో చిన్న చిన్న పొట్లాలుగా కట్టి ఎలుకల సజీవ బొరియలలో వేసి, బొరియలను మట్టితో పూడ్చి పెట్టాలన్నారు. మందు తిన్న ఎలుకలు రక్తం గడ్డకట్టి కదలలేని స్థితికి చేరి చనిపోతాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి బి.అంజిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.జాహ్నవి, సునీత కుమారి, తేజస్వి, ఓబులాపురం వెంకట నాగయ్య, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** తమ ఆత్మీయుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలకు చేయతూ అందించటం అభినందనీయని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. మంగళవారం క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రొటేరియన్, స్వర్గీయ తియ్యగూర కోటిరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని కనపర్రు గ్రామంలోని నైస్ పాఠశాలలో 200 మంది విద్యార్థులకి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కోటిరెడ్డి తియ్యగూర రమాదేవి, వారి కుమారులు టి.యస్వంత్ రెడ్డి, టి.ఉమేష్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి భార్య క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టి.రమాదేవి, రొటేరియన్ కందిమళ్ల సాంబశివ రావు, స్కూలు అడ్మిస్ట్రేటర్ సుబ్బారావు, స్కూలు ప్రిన్సిపాల్ గణపతి పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో రోటరీరియన్ కారుమంచి శివరావు భార్య స్వర్గీయ కారుమంచి సరళాదేవి వర్ధంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకి అన్నదానం కార్యక్రమం నిర్వహించి, వృద్ధశ్రమానికి 2 క్వింటాళ్ల బియ్యం, 10 కేజీల కందిపప్పు అందజేశారు. ఈ కార్యక్రమానికి రొటేరియన్ కారుమంచి శివరావు ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత కారుమంచి శివరావు, ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ దండా రమాదేవి, టీ విశాలి, దార్ల బుజ్జి బాబు, ఆశ్రమ నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

## టి.అన్నవరం గ్రామంలో రెవెన్యూ రీ సర్వే గ్రామ సభ




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని టి.అన్నవరం గ్రామంలో రెవెన్యూ రీసర్వే గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు తాసిల్దార్ రమేష్ హాజరై మాట్లాడుతూ గ్రామంలోని రెవెన్యూ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ బాల వెంకటేశ్వర్లు, మండల సర్వేరు చండీరాణి మరియు రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బోరుగడ్డ అనిల్ నోటిని అదుపులో పెట్టుకో : భాను ప్రసాద్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** దళితులలో పుట్టినంత మాత్రాన చట్టాలకు ఎవరూ అతీతులు కారు అని, చట్టం ముందు ఎంతటి వారైనా సమానులే.. పరిధి దాటితే శిక్ష అర్హులే అని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బోరుగడ్డ అనిల్ మీడియా ముందు ప్రతిపక్ష నాయకులను, వారి కుటుంబ సభ్యులను, మరి ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి వాడిన పదజాలం ఏ రకంగానూ సమర్థనీయం, క్షమారహం కాదని అని అన్నారు. గత ప్రభుత్వం, పోలీస్ అధికారులు తనని నియంత్రణ చేయలేకపోవడం, దేశంలో, రాష్ట్రంలో చట్టబద్ధ పాలన ఏ మేరకు ఉంది అనేది తెలియజేస్తుంది అని అన్నారు. అధికారం అండ చూసుకొని ఎమ్మెల్యేలను సైతం బెదిరించడమే కాకుండా నానా దుర్భాషలాడగలుగుతున్నారు. అంటే వ్యవస్థ పట్ల వారికున్న నిర్లక్ష్యం ఏ పాటితో తెలియజేస్తుందని అన్నారు. మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ పరిధీ దాటి వ్యవహరించే వారికి ఇప్పటికైనా కనువిప్పు కలగాలని, అధికారం ఎవరికి శాశ్వతం కాదు అనే సత్యాన్ని గుర్తుతెరగాలని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విధానంలో పత్తి పంటలో మేలైన పద్ధతులు : డీపీ అమల కుమారి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని దొండపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం రైతులు కొర్రపాటి సాంబశివరావు పత్తి పంట వ్యవసాయ క్షేత్రాలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి పరిశీలించడం జరిగింది. అమల కుమారి మాట్లాడుతూ పత్తి పంటలో అంతర్ పంటలుగా కంది, గోడు చిక్కుడు, బెండ, పెసర, చిక్కుడు వేశారు. దీనివలన పత్తి పంటకు పచ్చ దోమ తెల్ల దోమ పేనుబంక ఉధృతి పూర్తిగా తగ్గింది అంతే కాకుండా పత్తి పంటలో ఆముదము బెండ వేయడం ద్వారా పత్తి పంటను ఆశించి రైతును అధికంగా నష్టపరిచే గులాబీ పురుగు ఉధృతి కూడా పూర్తిగా తగ్గింది. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా పత్తి పంటకు ఆశించే పురుగు తెగుళ్ళ ఉధృతి పూర్తిగా నివారించవచ్చని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా పత్తి పంటలో వేసిన అంతర పంటల ద్వారా రైతుకు అదనపు ఆదాయం రావడంతో పాటు భూమి సారవంతం అవుతుందని సూచించడం జరిగింది. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా పత్తి పంటకు ఎటువంటి ఖర్చు అంతర పంటల ద్వారా లభిస్తుందని రైతు ఆర్థికంగా బలోపేతం అవుతాడని సూచించడం జరిగింది. అంతేకాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రతి రైతు 25 లీటర్ల జీవామృతం 100 లీటర్ల నీటితో కలిపి మొక్క పూర్తిగా తడిసే విధంగా పిచికారి చేయాలని సూచించడం జరిగింది. దీనివలన మొక్కకు కావలసిన సూక్ష్మ స్థూల పోషకాలు అందుబాటులోకి వస్తాయని మొక్కకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించడం జరిగింది. అంతేకాకుండా 100 లీటర్ల నీటికి కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం 250 ఎంఎల్ లేదా చేప బెల్లం ద్రావణం 250 ఎంఎల్ పిచికారి చేయడం ద్వారా పత్తిలో పూత పిందే అధికంగా వస్తుందని అంతేకాకుండా పత్తి అధిక బరువు వస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ బేబీ రాణి మల్లేశ్వరి రైతులు పాల్గొన్నారు.

# పాలకుడు ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలి

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పాలకుడు ఎలా ఉండాలో, సంక్షోభంలోను సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా పరిపాలన ఎలా సాగించాలో జగన్ ఇప్పుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబును చూసిన నేర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జగన్ పై ధ్వజమెత్తారు. మంగళవారం చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులువచ్చిన ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం గురించి కారుకూతలు మానేయాలన్నారు. రూ.21 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. రానున్న సంక్రాంతి నాటికి పల్లెలన్నీ కొత్త రోడ్లతో, పక్కా డ్రైన్లతో కొత్త కళతో దర్శనమిస్తాయన్నారు. 2014-19 మధ్య గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం తర్వాత మళ్లీ ఇదే పనులు చేయడమంటే, జగన్ అయిదేళ్ల పాలన ఎంత అధ్వాన్నంగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రతి రోజు పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తా ఎమ్మెల్యే



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోడెల శివప్రసాద్ రావు స్టేడియంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పాదాచారాకులకు మరియు ఆటలు ఆడే పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనని స్టేడియం అధికారులకు సూచించారు. స్వయంగా స్టేడియం ప్రాంగణంలో పెరిగివున్న గడ్డి నివారణ మందులు స్ప్రే చేశారు. స్టేడియంలో మరన్ని అభివృద్ధి కార్యక్రమలు చేపడతామని తెలియజేశారు. పట్టణం లో ప్రతి రోజు పర్యటిస్తాను పారిశుధ్య పనులలో లోపాలు జరిగితే సాహించిదే లేదని మున్సిపల్ అధికారులను హెచ్చరించ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ కృష్ణ, వాసిరెడ్డి రవీంద్ర, అల్లూరి కోటి, శేఖర్, చంద్రమౌళి, కాన్నెదార మానసా రాజు, దండా శివరామకృష్ణ, జాగార్లమూడి హనుమంత రావు, మోహనరావు, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకుల నివారణతో అధిక దిగుబడి : రామమ్మ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని శ్రీ రుక్మిణి పురం, నాగేశ్వర పురం తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారిని కె రామమ్మ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంట పొలాలను పరిశీలించి రైతులకు వివిధ పంటలలో ప్రస్తుతం తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని మంగళవారం అన్ని వరి పండించే గ్రామాలలో నిర్వహించడం జరిగింది. 96% నూకలు,2% వేరుశనగ నూనె, 2% బ్రోమోడైలిన్ రసాయనాన్ని కలిపిన మిశ్రమాన్ని రైతులకు అందజేసి పంట పొలాలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొనడం జరిగింది.

## జనవాణిలో పాల్గొన్న జనసేన రాష్ట్ర కార్యదర్శి జిలాని



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయంలో మంగళవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట ఇన్చార్జి సయ్యద్ జిలాని పాల్గొన్నారు. ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జనవాణి కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా వివిధ ప్రాంతాల నుండి అనేక సమస్యలతో పాటు ఇబ్బందులతో బాధితులు అనేక సమస్యలపై అర్జీలు అందజేస్తారు. వారి నుండి వినతి పత్రాలు స్వీకరించి తక్షణమే అక్కడే పరిష్కారం మార్గం చూపించే విధంగా చేస్తున్నారు. సమస్య పెద్దదైతే ఉప ముఖ్యమంత్రికి ఫార్వర్డ్ చేయటం జరుగుతుంది. అందులో భాగంగా ఈ రోజు 72 వినతి పత్రాలు ప్రజల నుండి స్వీకరించటం జరిగిందని సయ్యద్ జిలాని చెప్పారు. ఇందుకుగాను ప్రతిరోజు ఒక జనసేన ఎమ్మెల్యే గాని ఇద్దరు నియోజకవర్గ ఇన్చార్జిలను సోమవారం నుండి శుక్రవారం వరకు నియమించటం జరుగుతుంది అందులో భాగంగా జనసేన పార్టీ ఎమ్మెల్యేలు పంతం నానాజీ , బత్తుల బలరామకృష్ణ మరియు సయ్యద్ జిలాని మరియు అధికార ప్రతినిధి షేక్ ఆద్రుఫ్ , న్యాయవాదులు ( లీగల్ టీం ) జానవాణ్ణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈపూరు, బొమ్మరాజుపల్లి గ్రామాలలో గ్రామ సభలు





**ఈపూరు మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఈపూరు, బొమ్మరాజు పల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు ఆధ్వర్యంలో ఎలుకల నివారణ కొరకు రైతులకు ఉచితంగా ఎలుకల మందును మంగళవారం ఉచితంగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎలుకల నివారణ కొరకు బ్రోమోడయల్ మందును నూకలో కలిపి రైతులకు అందజేశారు. పొలాలలో వరిపంటకు ఆకు చుట్టు పురుగు కనిపిస్తుందని, అలాగే అగ్గి తెగులు కూడా కనపడుతుందని దాని నివారణ పరిస్కారం గురించి రైతులకు గ్రామసభల్లో వివరించారు. ఈ గ్రామసభల్లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 421 ఆర్.బి.కె సెంటర్లలో అలాగే మండలంలోని 12 ఆర్ బి కే సెంటర్లలో ఎలుకల నివారణ కొరకు రైతులకు బ్రోమోడైల్ ఎలా వాడాలి అనేది వివరించి ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి ఒక్క రైతు ఎలుకల నివారణ కొరకు ఈ ముందును ఉచితంగా తీసుకొని పొలంలో వేసి ఎలుకల నివారించుకోవాల్సిందిగా కోరడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి అప్పారావు,విఏఏ శేషుబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వి తిరుపతిరావు,ఎం భాస్కర్ రావు, డి ప్రకాష్ రావు, యూనిట్ ఇన్చార్జులు,రైతులు పాల్గొన్నారు.

## ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి నూతన పాలకవర్గం



**వినుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట రోడ్డు లోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి నూతన పాలకవర్గాన్ని సంఘ సభ్యులు, పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకవర్గంలో చర్చ్ అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యాయులు చాట్ల రామయ్య, ఉపాధ్యక్షులుగా దారి వేముల మోజస్ నాగ స్వామి, కార్యదర్శి గా గద్దల ఆశీ వరప్రసాద్ వందనం, ఉప కార్యదర్శిగా కూచిపూడి వినోద్, కోశాధికారిగా పులిమల సునీల్ కుమార్‌లు ఎన్నికవ్వగా, వీరితో పాటుగా పాలకవర్గ సభ్యుల్ని కూడా ఎన్నుకున్నారు. వారిలో బెజవాడ ఫ్రాన్సిస్, కొండముట్ల పృథ్వీరాజు, పచ్చి గొర్ల ప్రభాకర్, నందిగం ఏసుదాసు, మంద మోషే, బీర్నేడి సంతోష్, జార్జి విన్సెంట్, కంభంపాటి నాగేశ్వరరావు, కట్టెంపూడి లింకన్, ప్రదీప్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చాట్ల రామయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాతోపాటు అభివృద్ధి కమిటీ సభ్యులందరినీ చర్చి పెద్దలు, సంఘ సభ్యులు అందరూ మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా చర్చిని మరియు సంఘ సభ్యుల అభివృద్ధిని మరింతగా పెంపొందించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## త్వరలో మైనారిటీ పరిరక్షణ సమితి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ముఖ్య కేంద్రం నరసరావుపేటతో పాటు వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెద్ద కూరపాడు, గురజాల, పిడుగురాళ్ల, దాచ్చేపల్లి, కారంపూడి, మాచర్ల లలో మైనార్టీ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలనీ యమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ సుబ్లీ ఆదేశాలు జారీ చేశారని అ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మైనారిటీ ప్రజల సమస్యల కోసం నిత్యం పోరాటం చేయటం చేస్తున్నామన్నారు. ఎక్కడైతే మైనారిటీ లకు అన్యాయం జరిగితే అక్కడ యమ్ హెచ్ పి ఎస్ న్యాయం కోసం పోరాటం చేస్తుందని చెప్పారు. అక్కడ న్యాయం జరగగపోతే న్యాయం కోసం బాద్యులకోసం నాయస్థానంలో కూడా ఉచితంగా పోరాటం కోసం లీగల్ సెల్ ఏర్పాటు చేయటం కూడా చేసామన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో మైనారిటీల అభివృద్ధిలో భాగంగా ఆగిన వాటి గురించి కూడా పోరాటం చేయటం కోసం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాటం చేసిందని వివరించారు. పల్నాడు జిల్ల లో ఎవరైనా చేరాలని ఉంటే 9963836516 ఈ నెంబర్ కి ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## మండలంలో సామాజక తనిఖీల గ్రామసభలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో 2023-24 సంవత్సరాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల గ్రామసభలు మంగళవారం జరిగాయి. కొండ్రముట్ల, ముప్పాళ్ళ, అగ్నిగుండాల ,కొచ్చర్ల గ్రామాలలో సామాజిక తనిఖీల గ్రామసభలు జరిగాయి. గ్రామసభల్లో డిఆర్పి మల్లికార్జునరావు తనిఖీకి సంబంధించిన పారాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి జేఎస్ రాజు, ఆర్పీలు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ

**నరసరావుపేట :మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.శివలలిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రైతు సేవా కేంద్రాలలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని అన్నారు. మండలంలో రొంపిచర్ల జిడిసిఎంఎస్ ద్వారా, సుబ్బయ్య పాలెం పిఎసియస్ ద్వారా 420ఎంటి యూరియా, 320ఎంటి డిఎపి, 410ఎంటి కాంప్లెక్స్ ఎరువులు రైతులకు సరఫరా చేశామని అన్నారు. మండలంలో రైతులకు ఎటువంటి కొరత లేకుండా చేస్తున్నామని అన్నారు.

## ఐటి శాఖ మంత్రి లోకేష్‌ను కలిసిన కోడెల



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** తాడేపల్లిలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ను మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు.

# భారతదేశం చూపు అమరావతి వైపు

## ఎమ్మెల్యే గళ్లా మాధవి

### అమరావతి వేదికగా జాతీయస్థాయి డ్రోన్ సమ్మిట్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి వేదికగా జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ ను ఏర్పాటు చేయటం ద్వారా భారతదేశ మొత్తంను అమరావతి వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్లా మాధవి తెలిపారు.మంగళవారం మంగళగిరి సీ.కే కన్వేషన్ లో జరిగిన జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు మైక్రో సాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ను హైదరాబాద్ కు తీసుకొని వచ్చి ఐటిని ప్రపంచ పటంలో పెట్టే విధంగా కృషి చేసి, నేడు ఆంధ్రుల రాజధాని అమరావతికి తానే బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా, అమరావతిని భారతదేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ కు అమరావతిని వేదికగా చేసి, డ్రోన్ సాంకేతికేత,పరిశోధన,ఉత్పత్తి,శిక్షణ రంగాల్లో అగ్రగామిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ ను ఏర్పాటు చేశారాన్నారు.గతంలో ఇంత పెద్ద సమ్మిట్ దేశ రాజధాని ఢిల్లీలో జరిగితే,ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జరుగుతున్నదంటే ఈ రాష్ట్రము పట్ల ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. దీని వలన రాష్ట్రభివృదితో పాటు యువతకు నైపుణ్యం ఇచ్చి ఉపాధి కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు.

## విజయశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి సంవత్సరం వార్షికోత్సవం



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలోని మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ విజయ శ్రీ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి మొదటి సంవత్సరం వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ M. ప్రసన్న కుమార్ మంగళవారం నాడు హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 20 తారీకు నుండి అక్టోబర్ 31 దీపావళి పండగ వరకు ఉచితంగా ఓపీలు చూడటం జరుగుతుందని అన్నారు ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ ఉచిత ఓపి నందు ప్రజలకు బిపి, షుగర్, మొదలైన వ్యాధులకు చికిత్స, చేస్తామని మాట్లాడారు గత సంవత్సరము నుంచి ఈ హాస్పటలకి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న వారికి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో కూడా మా హాస్పిటల్ అంచులంచులుగా ఎదుగుతూ ప్రజలకు మరెన్నో సేవలు అందించడం కోరారు ఈకార్యక్రమంలో హాస్పిటల్ సీనియర్ డాక్టర్స్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రీ సర్వేలో ఆధునిక సాంకేతిక వినియోగం



**గుంటూరు నగర సంస్థ, మేజర్ న్యూస్:** అర్బన్ ల్యాండ్ రికార్డ్ కోసం సర్వే-రీ సర్వేలో ఆధునిక సాంకేతిక విధానాల అమలుపై న్యూ డిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ జరుగుతున్న అంతర్జాతీయ వర్క్ షాప్ ముగింపు సభకు మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారిన మర్యాదపూర్వకంగా కలిసిన గుంటూరు నగర కమిషనర్ శ్రీనివాసులు. ఈ సందర్భంగా మంత్రి సర్వే-రీ సర్వేపై వర్క్ షాప్ లో చర్చించిన అంశాలు, నూతన విధానాలను అడిగి తెలుసుకొని, అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయాల్సిన విధానంపై చర్చించారు.

# గతప్రభుత్వ మూలాలు, ఇంకా కొనసాగుతున్నాయి





**తెనాలి మేజర్ న్యూస్:** గతప్రభుత్వ మూలాలు ఇంకా కొనసాగుతున్నాయని,మాజీ మంత్రి ఆలపాటి రాజా, వేమూరు ఎంఎల్ఏ నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించ్చారు.గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెనాలి బ్రెయిన్ డెడ్ యువతి సహన కుటుంబ సభ్యులను పరామర్శించిన టీడీపీ నేతలు మాట్లాడుతూ,తెనాలి పట్టణంలో గత2రోజుల క్రితం దాడికి గురైన యువతి సహానా ని పరామర్సించ్చారు. వైసీపీ నేతలు దీనిపై పుటకొక రాజకీయం చేయడం, దానికోసం ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి రావడం అంటే నవ్వొస్తుంది...గత వైసీపీ హయాంలో జరిగిన దాడులు హత్యలు మరచిపోయాదేమో అనిపిస్తుంది... బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు నాయుడు సూచించిన సంగతి తెలిసిందే...వైసీపీ ప్రభుత్వం తయారు చేసిన మూలాల ఇంకా బ్రతికే ఉన్నాయని వాటిపై టీడీపీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... సహన కి అన్నిరకాల సహాయక వనరులు సత్వరమే అందిస్తామని హామీ ఇచ్చారు...ఆసుపత్రి సుపరేండెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చేసమయానికి యువతి సహన ఆరోగ్యం దారుణంగా ఉంది.. ఇక్కడకు రాగానే అన్నిరకాల వైద్యసేవలు అందిస్తున్నాం...పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అత్యంత క్లిష్టమైన పరిస్థితి నెలకొంది...

**ఆలపాటి రాజా మాట్లాడుతూ ....**

సహనా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.. సహనా జీవనం కోసం ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు..వైసీపీ నేతలు సహనా విషయంలో రాజకీయ రంగుపులమాలని చూస్తుండటం సిగ్గుచేటు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి గంజాయి రాజ్యాంగ మార్చారని దుయ్యబట్టారు... బాధితులకు సహాయం అందడం లేదని వైసీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు... సహనా విషయంలో వైసీపీ నేతలు మాటలు మాట్లాడటం మానుకుంటే మంచిదని హితవుపలికారు... జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్వేషాలు సృష్టించాలని చూస్తే చంద్రబాబు చూస్తూ కూర్చోవడం జరగదని గుర్తు చేశారు.. జగన్మోహన్ రెడ్డి గుంటూరు పర్యటన చేస్తే ఏదో భూమి బద్దలవుతుందా అని ఎద్దేవా చేశారు...సహనా విషయంలో నేరస్తులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...సహనా కుటుంబ సభ్యులకు టీడీపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# నిరు పేదల పక్షపాతి విశ్రాంత ఐఏఎస్ అధికారి శంకరన్

## మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అమర జీవి, విశ్రాంత ఐఏఎస్ అధికారి శంకరన్ నిరుపేదల పక్షపాతి అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అరండల్ పేటలోని అమరావతి బుక్ హౌస్ లో అమరజీవి విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ ఆర్ శంకరన్ 92వ జయంతి సభ జరిగింది. ఈ సభకు కార్యక్రమ శ్రీ ఎస్ ఆర్ శంకరన్ ఐఏఎస్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభ ప్రారంభానికి ముందు ఎస్ ఆర్ శంకరన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే ఉన్నత సర్వీసు ఐఏఎస్ అధికారిగా ఎస్సీ ఎస్టీల కోసం పని చేస్తూ ఆజన్మాంతం బ్రహ్మచారిగా సాధారణ జీవితం గడిపిన ఎఫ్.ఆర్.శంకరన్ జీవితం అసాధారణమైందన్నారు. నేటి తరం ఐఏఎస్ లు ఎస్ ఆర్ శంకరన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఎస్ ఆర్ శంకరన్ తో కలిసి పని చేసే అవకాశం తనకు దక్కినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఆయనలో అన్న సామాజిక స్ఫూర్తి, నిజాయితీని గుర్తించి త్రిపుర రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించిందని గుర్తు చేశారు. విపికె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ మాట్లాడుతూ రామన్ మెగసెస్సే అవార్డు గ్రహీతతో సఫాయి కర్మచారి ఆందోళన్ వంటి సామాజిక ఉద్యమాలను నడిపించిన ఎస్ఆర్ శంకరన్ సేవలు మరువ లేనివన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలకు గాను 2005లో కేంద్ర ప్రభుత్వం దేశంలో మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ భూషణ్ ను ప్రకటించినా ఆ గౌరవాన్ని తిరస్కరించాడని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏజిపి రాజారావు సం, సముద్రాల కోటేశ్వరరావు, గాయకులు జెట్టి బాబురావు, యెనుబరి చంద్రపాల్, దాసరి జాన్ బాబు, కాపు నాయకులు మాదా రాధా, ఎంజెఎస్ ఎస్ నాయకులు పరంగి సత్యరాజు, భీమ్ సేనా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, మాల మహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భక్తుల అనిల్ బాబు, మెరిగల మణి కుమార్, మహబూబ్ బాషా, మండాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హేతువాద సంఘం మహాసభలను జయప్రదం చేయండి

## ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నవంబర్ 9 10 తేదీలలో ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో జరిగే ఏపీ హేతువాద సంఘం మహా సభలను జయప్రదం చేయాలని ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఏపీ హేతువాద సంఘం ఆధ్వర్యంలో అరండల్ పేట లోని అమరావతి బుక్ హౌస్ లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నార్నె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర సభలకు ముఖ్య అతిథిగా సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, ఏపీ ఆర్ఏ రాష్ట్ర అధ్యక్షులు జెవి కృష్ణయ్య, పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ముప్పాళ్ళ సుబ్బారావులు పాల్గొంటారని వివరించారు. ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా ఆ దేశంలో మూఢనమ్మకాలు తక్కువగా ఉండాలని తెలిపారు. మన దేశంలో పాలకులు తరతరాలుగా వస్తున్న ప్రజలు పాటిస్తున్న సాంప్రదాయాలు ఆచారాలను మూఢాచారాలు చాంద్రసత్వం వైపుగా తీసుకొని పోతున్నారని విమర్శించారు. వైద్య శాస్త్రం చదువుకున్న మేధావులైన డాక్టర్లు కూడా మృత్యుంజయ యాగాలు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికే కొన్ని యూనివర్సిటీలలో వాస్తు జ్యోతిషాలను కోర్సులుగా పెట్టి విద్యార్థులకు డిగ్రీలు ఇవ్వడ%శీ% దారుణమన్నారు. ప్రశ్నించే తత్వం,శాస్త్రీయ ఆలోచన, మానవ వాదాన్ని పెంచడం రాజ్యాంగ ఆర్టికల్ 51 ఎ(హెచ్)ను నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో హేతువాద సంఘ నాయకులు జి.సదాశివరావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్, ఎఫ్ గోపాలరావు పాల్గొన్నారు.